

తెలుగు భాషా దినోత్సవం (29-08-2026)



గిడుగు రామ్మూర్తి పంతులుగారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పిస్తున్న దృశ్యం



ముఖ్య వక్త : డా.,పి.యు.బి. శర్మ గారు తెలుగు భాషాదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రసంగిస్తున్న దృశ్యం



సమైక్య భారతి కాకినాడ జిల్లా అధ్యక్షులు కొరుప్రోలు గౌరినాయుడు గారు ప్రసంగిస్తున్న దృశ్యం



ముఖ్య వక్త : డా.,పి.యు.బి. శర్మ గారికీ సన్మానం చేస్తున్న దృశ్యం



సమైక్య భారతి కాకినాడ జిల్లా అధ్యక్షులు కొరుప్రోలు గౌరినాయుడు

తెలుగు భాష దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సాహిత్య పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం





పిఠాపురం రాజా కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



కాకినాడ (తొలి ఉదయం) పిఠాపురం రాజా ప్రభుత్వ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు 163వ జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామమూర్తి చిత్రపటానికి అతిథులు, అధ్యాపకులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి.కె. మెహర్ మాట్లాడుతూ, వ్యవహారిక భాషా వికాసం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు గిడుగు రామమూర్తి అని కొనియాడారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు డా. పి.యు.బి. శర్మ మాట్లాడుతూ గ్రాంధిక భాషకు ప్రత్యామ్నాయంగా వ్యవహారిక భాషను ప్రజలకు చేరువ చేసిన ఘనత గిడుగుకే దక్కుతుందన్నారు. సమైక్య భారతి కాకినాడ జిల్లా అధ్యక్షులు కొరుప్రోలు గౌరీ నాయుడు మాట్లాడుతూ మాతృభాష వ్యక్తిత్వ వికాసానికి పునాది అని పేర్కొన్నారు.వైస్ ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ భాష ద్వారానే సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, సాహిత్యం తరతరాలకు చేరుతాయని తెలిపారు. తెలుగు శాఖాధ్యక్షులు డా. పి. హరి రామ్ ప్రసాద్ తెలుగు భాష గొప్ప సాహిత్య సంపదను కలిగి ఉందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో తెలుగు భాష పరిరక్షణకు కృషి చేస్తామని ప్రిన్సిపాల్ ప్రతిజ్ఞ చేయించారు. వ్యాసరచన, వక్తృత్వం, పద్యపఠనం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అతిథులు డా. పి.యు.బి. శర్మ, కొరుప్రోలు గౌరీ నాయుడులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో తెలుగు విభాగ అధ్యాపకులు కే. అరుణ, డా. వై. సునీత, డా. కె. గౌరీ నాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిరంజీవినీ కుమారిని పద్మశ్రీకి నామినేట్ చేస్తాం

●కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ ● ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న ఐడీయల్ కళాశాల యాజమాన్యం

కాకినాడ రూరల్, ఆగస్టు 29(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు ఆమె చేసిన సేవలకు, తెలుగుభాష పరిరక్షణకు చేసిన కృషికి గుర్తింపుగా ఎంపీ పోర్టల్ నుంచి డాక్టర్ పి.చిరంజీవినీకుమారిని పద్మశ్రీకి నామినేట్‌చేస్తానని అదేవిధంగా జిల్లాలోని ప్రముఖులు కూడా నామినేట్‌చేయాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ అన్నారు. కాకినాడ విద్యుత్‌నగర్‌లోని ఐడీయల్ డిగ్రీ కళాశాల్లో వారంరోజుల పాటూ నిర్వహించిన చిరంజీవి నీకుమారి స్మారక తెలుగు ఉత్సవాలు ముగి యగా శనివారం నిర్వహించిన తెలుగుభాషా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎం పీ ఉదయ్‌శ్రీనివాస్ పాల్గొని జ్యోతిప్రజ్వ లనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో పేదమ ధ్యతరగతి వర్గాల విద్యావికాసానికి ఆమె కృషి చేశారని, జిల్లా సాంఘిక చరిత్ర, సాహిత్య చరిత్ర పుస్తకాల్ని రచించి జిల్లా చరిత్రను సజీ వంగా ఉంచారన్నారు. కాకినాడ స్మార్ట్ సిటీ పరిధిలో చిరంజీవినీకుమారి విగ్రహ ఏర్పాటు కు కృషిచేస్తానని తెలిపారు. ఈ ఉత్సవాల నందర్భంగా నిర్వహించిన పోటీలలో 100 పాఠశాలల నుంచి 1400 మంది విద్యార్థులు పాల్గొనగా విజేతలకు అతిథులు, ఐడీయల్ విద్యాసంస్థల కార్యదర్శి పీఎస్ఎస్ కిరణ్ బహుమతులను అందజేశారు. కళాశాల అక డమిక్ డైరెక్టర్ మెర్ల రంజిత్ అధ్యక్షత వహిం చగా అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ కేఎస్‌వాసు, ప్రిన్సి పాల్ టి.సత్యనారాయణ పాల్గొన్నారు.

జాతీయ క్రీడా పరిపాలన చట్టంపై అవగాహన సదస్సు

కార్పొరేషన్(కాకినాడ),(ఆంధ్రజ్యోతి): మే జర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని క్రీడాభారతి ఆధ్వర్యంలో జాతీయక్రీడా పరిపా లన చట్టం-2025పై అవగాహన సదస్సు కా కినాడలో నిర్వహించారు. క్రీడాభారతి జిల్లా అధ్యక్షుడు పద్మనాభం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, క్రీడాభా రతి జోనల్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, రాష్ట్ర క్రీడాభారతి చైర్మన్ మాజిక్యాలు, ట్రెజరర్ ప్ర త్తిపాటి విజయ్‌కుమార్, టి.ప్రవీణ్‌కుమార్, ఒలింపిక్ అసోసియేషన్ తెలంగాణ, క్రీడా రతి వైస్ ప్రెసిడెంట్ సీహెచ్ వెంకటేశ్వర ప్రసాద్, అర్జున అవార్డు గ్రహీత బ్యాడ్మింటన్ పితామహులు వున్నయ్యచౌదరి, సెంట్రల్ ఆర్గనైజేషన్ చైర్మన్ ముత్తా నవీన్ పాల్గొన్నా రు. ముందుగా జ్యోతి ప్రజ్వలనచేసి మేజర్ ధ్యాన్‌చంద్, డాక్టర్ చిరంజీవినికుమారి చిత్రప టాలకు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. జాతీయ క్రీడా పరిపాలన చట్టం-2025 లోని పారదర్శకత, జవాబుదారీతనం, నైతిక ప్రమాణాలు, క్రీడాకారుల సంక్షేమానికి నంబ ంధించిన అంశాలపై చర్చించారు. క్రీడాకారుల హక్కుల పరిరక్షణ, క్రీడా సంఘాల పరిపాల నలో పారదర్శకత, వివాదాల పరిష్కారానికి చట్టం దోహదపడుతుందని వక్తలు పేర్కొన్నా రు. ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో యువత క్రీడల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

కార్పొరేషన్(కాకినాడ), (ఆంధ్రజ్యోతి): హాకీ ఆంధ్రప్రదేశ్ సంయుక్త కార్యదర్శి, హాకీ కోచ్ రవిరాజు ఆధ్వ ర్యంలో జాతీయ క్రీడా ది నోత్సవ వేడుకలు శనివారం జిల్లా క్రీడా మై దానంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథులుగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(శాప్) డిప్యూటీ డైరెక్టర్ ఎస్‌వీ రమణ, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి(డీఎ స్‌డీఓ) వినతీష్‌కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యా రు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చం ద్‌ను యువ క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకో వాలని సూచించారు. క్రీడల్లో క్రమశిక్షణ, ప ట్టుదలతో ముందుకు సాగి రాష్ట్ర, జాతీ యస్థాయిల్లో ప్రతిభ కనబరచడంతోపాటు దేశం తరపున ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగాలని క్రీ డాకారులను ప్రోత్సహించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడల ప్రాధాన్యత, శారీరక దృఢత్వం, క్రమశిక్షణపై క్రీడాకారులకు అవగాహన కల్పించారు. కార్య క్రమంలో హాకీ సంఘ ప్రతినిధులు బాబ్జి, వినయ్‌కుమార్, శారీరక విద్యా ఉపాధ్యా యులు లంక రవికుమార్, సీనియర్ క్రీడాకా రుడు శ్రీనివాస్ ఉన్నారు.

కాకినాదరూరల్(ఆంధ్రజ్యోతి): కాకినాడ పీఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల్లో గిడుగు వెంకటరామమూర్తి 163వ జయంతి నందర్భంగా శనివారం తెలుగు భాషా దినో త్సవ వేడుకలను నిర్వహించినట్లు కళాశాల తెలుగు విభాగం అధ్యక్షులు డాక్టర్ పి.హరిరా మ్‌ప్రసాద్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీకే మెహర్ ముఖ్యఅతిథిగానూ, హైదరాబాద్ కేంద్రీయవిశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు డాక్టర్ వీయాబీ శర్మ, సమైక్య భారతి కాకినాడజిల్లా అధ్యక్షులు కె.గౌ రీనాయుడు విశిష్ట అతిథులుగాను పాల్గొన్నా రు. అతిథులు మొదటిగా గిడుగు వెంకటరా మమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివా ళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ సంజీవ్‌కుమార్, అధ్యాపకులు జాన్ శామ్యూ ల్, అరుణ, సునీత విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే కాకినాడ శాంతినగర్ భాష్యం పాఠశాల్లో తెలుగు భాషాదినోత్స వంను శనివారం నిర్వహించినట్లు భాష్యం విద్యాసంస్థల జోనల్ ఇన్‌చార్జ్ వి.గోవిందరాజు తెలిపారు. విద్యార్థులు వివిధ కవుల వేషధార ణలు, మాతెలుగు తల్లి నృత్యం ఆకట్టుకు

పెద్దాపురం(ఆంధ్రజ్యోతి): ఎస్ఎస్ పద్మా పురం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మహారాజా కళాశాలలో తెలుగు భాషా దినోత్స వం ఘనంగా నిర్వహించారు. ముందుగా గిడుగు వెంకట రామ్మూర్తి పంతు లు చిత్రప టానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటేశ్వరరావు, ఏసుబాబు, శ్రీనివాస్, జ్యోతిబా, ఎస్ ఎఫ్ఐ నాయకులు సురేష్, మణికంఠ, రాజు, సంతోష్, సాయి, పాల్గొన్నారు.

అలరించిన తెలుగు కవుల వేషధారణ

పిఠాపురం(ఆంధ్రజ్యోతి): తెలుగుతల్లి, గిడు గు రామ్మూర్తి, తెలుగు కవులు, సాహితీ వేత్తల వేషధారణలో చిన్నారులు అందరినీ అలరించారు. పిఠాపురం పట్టణంలోని భాష్యం స్కూలు ఆవరణలో శనివారం తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఘనమ విజ యం, ధర్మబోద తదితర నాటికలను విద్యా ర్థులు ప్రదర్శించారు. భాష్యం గ్రంథోత్స వంలో భాగంగా తెలుగు గ్రంథాలు, పుస్తకాలను ప్ర దర్శించారు. పురూహూతికా సాంస్కృతిక సం మం కార్యదర్శి తటవర్తి నుబ్బారావును సత్క రించారు. భాష్యం ఈస్ట్-4 జెడ్ఈవో పోలు పర్తి వేణు, ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, లిటిల్

RNI : APTEL / 2012 / 42350

అక్షర సంచలనం

17వ వార్షికోత్సవం

సమగ్ర సంచలన వార్తా మాస పత్రిక

కె. జాన్ వర బాబు, ఎడిటర్ ✎ పబ్లిషర్..

పిఠాపురం రాజా ప్రభుత్వ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

(గిడుగు వెంకట రామమూర్తి సేవలను కొనియాడిని వక్తలు)



కాకినాడ, ఆగస్టు 29 (అక్షర సంచలనం):-పట్టణంలో పిఠాపురం రాజా ప్రభుత్వ కళాశాల మరియు తెలుగు శాఖ ఆధ్వర్యంలో వ్యవహారిక భాషా పితామహుడు, కళా ప్రపూర్ణ గిడుగు వెంకట రామమూర్తి పంతులు163వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గిడుగు రామమూర్తి చిత్రపటానికి అతిథులు, అధ్యాపకులు, విద్యార్థులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమ ముఖ్యఅతిథి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. వి. కె. మెహర్ మాట్లాడుతూ వ్యవహారిక భాషా వికాసం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన కారణజన్ముడు గిడుగు రామ్మూర్తిని అని ఆయన సేవలను కొనియాడారు. విశిష్ట అతిథి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు డా .పి.యు బి. శర్మ మాట్లాడుతూ గ్రాంధికావాదులతో పోరాడి వ్యవహారిక భాషను ప్రజల దగ్గరికి చేర్చినటువంటి మహనీయుడు గిడుగు అని తెలియజేశారు. ఆత్మీయ అతిథి సమైక్య భారతి కాకినాడ జిల్లా అధ్యక్షులు కొరుప్రోలు గౌరీ నాయుడు మాట్లాడుతూ తల్లిదండ్రుల నుండి నేర్చుకున్న మాతృభాష ద్వారా వ్యక్తిత్వం వికసిస్తుందని పేర్కొన్నారు. కళాశాలవైస్ ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలు, కళలు, సాహిత్యం భవిష్యత్ తరాల వారికి అందించాలంటే అది భాష ద్వారా మాత్రమే సాధ్యమని స్పష్టీకరించారు. హిందీ,తెలుగు శాఖల అధ్యక్షులు డా.పి.హరి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుభాష ప్రపంచంలోనే ప్రాచీన భాషల్లో ఒకటని, తెలుగు భాష విశిష్టమైన సాహిత్య సంపదను కలిగి ఉందన్నారు. తెలుగు చదువుదాం. తెలుగు భాషలో రాస్తాను. తెలుగు భాష పరిరక్షణకు మనమంతా కృషి చేద్దాం అనే విద్యార్థుల చేత ప్రిన్సి పాల్ డా. ఎం.వీ.కె . మెహర్ ప్రతిజ్ఞ చేయించారు. తెలుగు భాషా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన , వక్తృత్వం, పద్యపఠనం పోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన పి.యు.బి శర్మ, కొరుప్రోలు గౌరీ నాయుడులను ప్రిన్సిపాల్ డా.ఎం. వి. కె మెహర్, వైస్ ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్, తెలుగు శాఖ అధ్యక్షులు డా. పి. హరి రామ్ ప్రసాద్ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగు విభాగ అధ్యాపకులు శ్రీమతి. కే .అరుణ, డా. వై .సునీత, డా. కె. గౌరీ నాయుడు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

29/08/2026.

గిడుగు వెంకట రామమూర్తి 163 జయంతిని పురస్కరించుకొని పిఠాపురం రాజా కళాశాల, తెలుగుశాఖ ఆధ్వర్యంలో 29/08/2026 న తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి.కె. మిశ్రా, వైస్ ప్రిన్సిపాల్ సంజీవ మేమూర్, విశిష్ట అతిథిగా డా. పి.యు.జి. వర్మ గారు, గౌరవ అతిథిగా ప్రభుత్వ వ్యాఖ్యాత కార్యనిర్వాహక జిల్లా రిజిస్ట్రార్ లు కొత్తపల్లి గౌరీనాయుడు అతిథులుగా పాల్గొన్నారు. "తెలుగు భాషాభివృద్ధికి గిడుగు రామమూర్తి కృషి" అనే అంశం పై డా. పి.యు.జి. వర్మ గారు ప్రసంగించారు. "తెలుగు వైద్య విధానం" అనే అంశం పై కొత్తపల్లి గౌరీనాయుడు గారు ప్రసంగించారు. తెలుగు భాష పరిరక్షణ అనే అంశంపై ప్రిన్సిపాల్ డా. ఎం.వి.కె. మిశ్రా ప్రసంగించారు. తెలుగు అధ్యాపకులు డా. పి. విజయలక్ష్మి తెలుగు విద్యార్థులు, పరిశోధకులు, పి.హెచ్.డి విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కార్యక్రమానికి సహాయ కార్యదర్శి

క్రమసంఖ్య	విద్యార్థి పేరు	తరగతి	సంతకం
1.	P. Subhashini	3rd B.A Special Telugu	P. Subhashini
2.	Ch. Saraswani	3rd B.A Special Telugu	Ch. Saraswani
3.	G. Parimila	3rd B.A Special Telugu	G. Parimila
4.	D. Jyothi	3rd BA Special Telugu	D. Jyothi
5	N. Swarnalatha	3rd B.A Special Telugu	N. Swarnalatha
6.	Ch. Chinnari	2nd B.A Special Telugu	Ch. Chinnari
7.	K. Koushika	1st B.A Spl Telugu	K. Koushika
8.	P. Vaishnavi	"	P. Vaishnavi
9	T. Bhagyarekha	2nd B.com (CA-1)	T. Bhagyarekha
10.	A Saipraveena	3rd B.A (Pol Sci)	A. Saipraveena
11.	Ch. Umamaheswari	2nd B.com (Gen)	Ch. Umamaheswari
12	R. Sri lalitha Rani	2nd BSC (Maths)	R. Sri lalitha Rani
13.	L. Srinu Vasanthi	2nd BSC (Maths)	L. Srinu Vasanthi
14.	P. Navya Sri	2nd B.com (CA-1)	P. Navya Sri
15.	T. Sivani	2nd B.com (CA-1)	T. Sivani
16.	P. Suvaroopa	2nd B.com (CA-1)	P. Suvaroopa
17.	K. Jaya Sree lakshmi	2nd B.com (CA-1)	K. Jaya Sree lakshmi
18.	MD. Bakheeramma	2nd B.com (CA-1)	MD. Bakheeramma

క్రమ సం	విద్యార్థి పేరు	తరగతి	సంతకం
19.	G. Aishwarya	2nd B.com CA-1	G. Aishwarya
20	M. Ruthi	2nd B.com CA1	M. Ruthi
21.	G. Anusha	2nd B.A Economics	G. Anusha
22.	Ch. Veeraveni	2nd B.A Economics	Ch. Veeraveni
23.	Y. Sunny	2nd B.A Economics	Y. Sunny
24.	D. Yoga Sri Durga	2nd B.A Economics	D. Yoga Sri Durga.
25.	B. Chandra	2nd Maths (BSc)	B. Chandra
26	K. Tanuja	"	K. Tanuja.
27	B. Sirivalli	2nd B.Sc Zoology	B. Sirivalli
28	K. Mounika	"	K. Mounika
29	B. Lasya	"	B. Lasya
30	P. Devaki	"	P. Devaki
31	P. Durga Devi	"	P. Durga Devi
32	P. Pranati	2nd BSc Zoology	P. Pranati
33.	G. Sarika	"	G. Sarika
34.	S.V. Mounika	2nd BSc Zoology	S.V. Mounika,
35.	N.V.V. Maha Lakshmi	2nd BSc Zoology	N.V.V. M. Lakshmi
36.	P. Mercy Rajeliu	2nd BSc Zoology	P.M. Rajeliu
37.	M. Sruthi	2nd BSc Zoology	M Sruthi
38	S. chandrakala	2nd BSc Zoology	S. chandrakala
39.	S. Lakshmi Sowmya	2nd BSc. Zoology	S. Lakshmi Sowmya.
40.	A Bhuvaneswari	"	A. Bhuvi
41	G. Satya Nagasri	2nd B.Com CA2	G. Satya Nagasri
42	M. Krupa	2nd B.Com CA-1	M. Krupa.
43	K. Ramya	2nd B.Com CA-1	K. Ramya.
44	M. Krishnaveni	2nd BSc Zoology	M. Krishnaveni
45	R. Sai veera Lakshmi	2nd BSc Zoology	R.S.V. Lakshmi
46	P. Hindhumathi	2nd BSc Zoology	P. Hindhumathi
47.	P. Satya Syamala	2nd BSC Zoology	P. S. Syamala
48.	G. Venkata lakshmi	2st BCom [G]	G.V. lakshmi
49.	Kambla Lavanya	2st BCom [G]	K. Lavanya
50	Ch. Mahesh	II 2nd Zoology Hons	Ch. Mahesh
51	S. Jaikrishna	II nd B.Sc (Maths)	S. Jaikrishna
52.	D. Veera Satya narayana	II nd B.Com (CA-1)	D.V.S. Narayana.

53	K. Shiva Durga	1st Bcom [G]	K. S. Durga
54	P. Dorababu	1st Bcom [G]	P. Dorababu
55.	A. Ayyappa Reddy	3rd B.Sc (Maths)	A. Ayyappa Reddy
56	P. Siva Sai durga prasad Reddy	2nd B.Sc (MATHS)	P. Siva (Sai durga prasad
57	I. umamaheswar	2nd B.sc (maths)	I. Umamaheswar
58	P. Raju	2nd BBA (Gen Ext)	P. Raju.
59	I. J. S. Brahma raju	3rd B.A Spl Telugu	I. Raju
60	P. Kameswara Rao	3rd B.A Spl/Telugu	P. Kamesh.
61	M. AJAY	2nd BA Spl Telugu	M. AJAY
62)	P. Deva..	2nd B.A Spl. Telugu.	P. Deva...
63)	V. Charan.	2nd Sanskrit	V. Charan.
64.	K. Raj Kumar	3rd BA. SPl Telugu	K. Rajkumar
65	K. Sivaganga	3rd BA. SPl Telugu	K. Sivaganga
66.	Palepu Issaku	2nd B.Com General.	పి ఇస్సాకు.
67.	Sayyed Jaffer Gabib	2nd B.Com Taxation	ఎస్. జాఫర్ గాలిబ్.
68.	Okeli Abbi	NUR Intibule	O. Abbi
69	V. Ramana	NUR Intibule	V. Ramana...

70 Dr P. Hari Gopal Prasad
71 DR. K. HARI KISHAN
72 Dr. CH John Samuel
73 Dr. K. Gouri Naidu
74. Y. Suneela

Hod Botany
Telugu faculty
Telugu faculty Y. Suneela.